క్లుప్తంగా

తీన్మార్ మల్లన్నకు సన్మానం


మల్లన్నను సన్మానిస్తున్న పరమేశ్వర్

నాగారం : వరంగల్–నల్లగొండ–ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వచ్చిన తీన్మార్ మల్లన్నను నల్లగొండ జిల్లా కేంద్రంలో నాగారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, హైకోర్టు అడ్వకేట్ కడియం పరమేశ్వర్ శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిస్వార్థపరుడు తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తాటి చెట్టు పైనుంచి పడి వ్యక్తికి గాయాలు

మద్దిరాల : తాటి చెట్టు పైనుంచి పడి ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తంతెనపల్లి నాగయ్య రోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు వెంటనే గమనించి కుటుంబ సభ్యులకు తెలియజేసి చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు.

అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెన్‌పహాడ్ : అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో తిరుగుతున్న అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ప్రతి వాహనదారుడు సరైన అనుమతి పత్రాలను పొంది ఉండాలని, సరైనపత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కార్డన్ సెర్చ్ సందర్భంగా సరైన పత్రాలు లేని 15 మోటర్‌సైకిళ్లను సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్‌ఐ రవీందర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించాలని ప్రచారం


తిమ్మాపురంలో ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న మల్లు లక్ష్మి

అర్వపల్లి : భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనుల దగ్గరకు వెళ్లి కూలీలను సీపీఎంకు ఓట్లేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. త్యాగాల చరిత్ర కలిగిన జహంగీర్‌కు ప్రతి ఒక్కరూ ఓటేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, దనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత, ఎల్లెంల అవిలయ్య, బానోత్ వినోద్, మద్ది రాజయ్య, శంకర్, వెంకన్న, లక్ష్మయ్య, ముకేష్, వెంకటయ్య, యాదగిరి, ఝాన్సీ పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి

చివ్వెంల : ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామస్తులు గ్రామంలో అతడి ఇంటి వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్ రవి తన ఇష్టారీతిన కొంతమందికే పనులు కల్పిస్తున్నాడని, ఇదేమని ప్రశ్నిస్తే నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నాడని ఆరోపించారు. గ్రామంలో 600 మంది కూలీలు ఉండగా, 300 మందకి పని కల్పించడం లేదని ఆరోపించారు. గ్రామంలో పనులకు రాకున్నా కొంత మందికి హాజరు వేస్తూ వారి వద్ద కొంత నగదు తీసుకుని అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని, తమకు పనులు కల్పించాలని కోరారు. విషయం తెలుసుకున్న ఏపీఓ ఇరుగు నాగయ్య, పంచాయతీ కార్యదర్శి చలమయ్య సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. పనులు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో కూలీలు ఆందోళన విరమించారు.


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు

- ఆత్మకూరు మండలంలో 2 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు
- మరో నాలుగు రోజుల్లో పూర్తి చేసేలా అధికారుల చర్యలు


ఆత్మకూరులోని కేంద్రంలో ధాన్యం రాశులు

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరు మండలంలో ధాన్యం కొనుగోళ్లు మరో నాలుగు రోజుల్లో పూర్తికానున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. మండలంలో ధాన్యం కొనుగోలుకు గాను స్వయం సహాయక సంఘాలతో 15 కేంద్రాలు, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 4, మార్క్స్ సొసైటీల ఆధ్వర్యంలో 6 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో ఏప్రిల్ 1 నుంచి కేంద్రాలు ప్రారంభం కాగా మరో నాలుగు రోజుల్లో కొనుగోళ్లు పూర్తి కానున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

ఇప్పటివరకు 2 లక్షల క్వింటాళ్లు..

ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 2 లక్షల క్వింటాళ్లకు పైగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మరో 4 రోజుల్లో 10 వేల క్వింటాళ్ల ధాన్యం కాంటాలు వేసేల ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

ముదిరిన ఎండలతో రైతులకు ఇబ్బందులు..

ఈ సంవత్సరం ఎండల తీవ్రత పెరగడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యాసంగి సాగులో ఎస్సారెస్పీ నీళ్లు సమృద్ధిగా రాకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు సాగుచేసిన వరిలో దాదాపు 10 వేల ఎకరాలకు పైగానే ఎండిపోయింది. పండిన పంటలోనూ అధికశాతం సన్నాలు సాగు చేయడంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో కాకుండా మిల్లుల్లో అమ్ముకున్నారు. కొద్ది మొత్తంలోనే కేంద్రాలకు ధాన్యం వచ్చినప్పటికీ ఎండల తీవ్రతతో కొనుగోళ్లు కాస్త మందకొండిగా సాగినట్లు రైతులు తెలుపుతున్నారు.

ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు

మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మరో 4 రోజుల్లో కొనుగోళ్లు పూర్తికానున్నాయి. ఎండల తీవ్రతతో కాంటాలు కాస్త ఆలస్యం అవుతున్నాయి. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

– మంజుల, ఏపీఎం

ఎమ్మెల్యే పదవి రాజీనామాకు సిద్ధమా

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి


మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

సూర్యాపేట : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మెజారిటీ రాకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సిద్ధమా అని మాజీమంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సూర్యాపేట మండలంలోని గాంధీనగర్, పిల్లలమర్రితో పాటు సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూర్యాపేటలో అభివృద్ధి ముసుగులో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అవినీతికి పాల్పడిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. యువకుడైన రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలు చెప్పుకునేందుకు తన ఇంటి తలుపులు 24 గంటలు తెరిచే ఉంటాయని, నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకొని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి జరగలేదనడం విచిత్రం

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్


మాట్లాడుతున్న బడుగుల లింగయ్యయాదవ్

సూర్యాపేట : సూర్యాపేట నియోజకవర్గంలో జగదీష్‌రెడ్డి మంత్రిగా ఉండగా ఎలాంటి అభివృద్ధి జరగలేదనడం విచిత్రంగా ఉందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మంత్రిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్‌గా ఉన్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని తెలిపారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో 3వేల కోట్లతో పేటను అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. జిల్లాగా తీర్చిదిద్దడం, మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రహదారులు, సద్దల చెరువు, పుల్లారెడ్డి చెరువులను సుందరంగా తీర్చిదిద్దడం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. మంత్రిగా జగదీష్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు ఫలాలు తమకే మొదటగా అందాలని సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకొచ్చారని అన్నారు. అభివృద్ధిపై ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులుగౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకకు అవకాశం ఇవ్వాలి


సూర్యాపేటలో ప్రచారం చేస్తున్న సునీత

సూర్యాపేట : ప్రశ్నించే గొంతుకైన బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. శుక్రవారం పట్టణంలోని 38, 35వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అభివృద్ధి అంటేనే కేసీఆర్ సర్కారుది అని, ఆ పదేళ్ల కాలంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి


తిరుమలగిరిలో ఎమ్మెల్యే సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

తిరుమలగిరి : ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. శుక్రవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాస గృహంలో తిరుమలగిరి పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఇతర నాయకులు ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వందశాతం అమలు చేస్తుందని, ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పేరాల వీరేష్, జమ్మిలాల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ కాంగ్రెస్‌లో చేరిక

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరిలోని తన నివాసంలో తుంగతుర్తి పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. అనంతరం వెంపటి పీఏసీఎస్ డైరెక్టర్, దాయం ఝాన్సీలతో పాటు మరో 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, పీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, దొంగరి గోవర్ధన్, తిరుమలప్రగడ కిషన్‌రావు, నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో బలపడేందుకే 400 సీట్లు


సూర్యాపేట : మాట్లాడుతున్న సంకినేని


తిమ్మాపురంలో బీజేపీలో చేరుతున్న నాయకులు

సూర్యాపేట : పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, మరిన్ని రంగాల్లో బలపడేందుకు ఈ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లను కోరుతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలాజీ గ్రాండ్‌లో సూర్యాపేట అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి తమిళనాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుగన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రిజర్వేషన్లు తీసేసేది లేదని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాన్ని మానుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో మెజార్టీ పార్లమెంటు స్థానాలను బీజేపీ గెలిస్తే కేంద్ర ప్రభుత్వం అనేక పరిశ్రమలు, నిధులను రాష్ట్రానికి కేటాయిస్తుందని తెలిపారు. బీజేపీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపిస్తే జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలు కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిష్కారం అవుతాయని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలోని మండలాల కేంద్రాల్లో రోడ్డు షోలు నిర్వహిస్తామని, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, కోఆర్డినేటర్ సుభాష్ చంద్ర, పార్లమెంటు ప్రబారి చాడ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, వీరేంద్ర, అబీదు, మన్మథ రెడ్డి, నరసింహ, ధనుంజయ గౌడ్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నాగారం : నాగారంబంగ్లా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుంభం కర్ణాకర్ తన అనుచరులతో కలిసి శుక్రవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని వెంకటేశ్వర్‌రావు పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ కుంభం కర్ణాకర్‌కు, వార్డు సభ్యులు కన్నెబోయిన అంజయ్య, భాగ్యమ్మ, బాషబోయిన యాదగిరి, నీలం లింగయ్య, కన్నెబోయిన బుచ్చిబాబు, సోమేష్‌లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు, బీజేపీ జిల్లా కన్వీనర్ కాప రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు, మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, అనంతుల సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎంపీ, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య కోరారు. తిమ్మాపురంలో మాజీ ఎంపీపీ మీలా చంద్రకళ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాల వారు ఆయా పార్టీలకు రాజీనామా చేసి శుక్రవారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నల్లగుంట్ల నరేష్ పాల్గొన్నారు.

మోసగించిన కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి


మాట్లాడుతున్న క్యామ మల్లేష్

నూతనకల్ : ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసగించిందని, ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన బుద్ధిచెప్పాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఆలోచించి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్, బత్తుల సాయిలుగౌడ్, తిర్మల్‌రావు, బత్తుల విద్యాసాగర్, బిక్కి బుచ్చయ్య, చూడి లింగారెడ్డి, గాడ్డుల లింగరాజు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో విఫలం

మద్దిరాల : ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్, వైస్‌ఎంపీపీ బెజ్జికి శ్రీరాంరెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, కోడి శ్రీనివాస్, మధుసూదన్ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకున్న వృద్ధులు, దివ్యాంగులు

నాగారం : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాగారం మండలంలోని వివిధ గ్రామాల్లో రూట్ నెం–3లో 16 మంది సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు బ్యాలెట్ పద్ధతి ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య శుక్రవారం తెలిపారు. మండలంలో మొత్తం 26 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో మొదటి రోజు 16 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


అర్వపల్లిలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ యాదగిరి

అర్వపల్లి : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అధికారులు అన్ని వసతులు కల్పించాలని సూర్యాపేట డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్‌పీఓ) యాదగిరి కోరారు. శుక్రవారం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. విద్యుత్, నీటి వసతిలో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని చెప్పారు. ఎన్నికలు అయ్యే వరకు బూత్‌లను ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులు శుభ్రం చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సందీప్‌కుమార్, కార్యదర్శులు నెహ్రూనాయక్, శ్రావణి పాల్గొన్నారు.

నూతనకల్ : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ సునీత సంబంధిత అధికారులను కోరారు. శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శి శర్మ పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్ గెలుపు ఖాయం


తిరుమలగిరిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు


నాగారం : ఈటూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కన్నెబోయిన రాముయాదవ్

నాగారం : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు ఖాయమని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు కన్నెబోయిన రాము యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మొలకపురి చిరంజీవి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తోజు ఎల్లాచారి, కన్నెబోయిన రాములు, సాయిలు, బొల్లెడ్ల సురేష్, పడమటింటి గిరిప్రసాద్, బుషిపాక సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీజేపీ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై.దీన్‌దయాళ్, ఎం.యాదగిరి, హన్మంతు, జ్యోతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఏకం కావాలి

ఎస్సీ వర్గీకరణ సాధనకు పార్లమెంటు ఎన్నికల్లో మాదిగలంతా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమలగిరిలో ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సానుకూలంగా ఉన్న బీజేపీ పార్లమెంటు అభ్యర్థులను గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు మాదిగలంతా భారీగా ఓట్లు వేసి ఘన విజయం అందించాలన్నారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి బాలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, వై.దీన్‌దయాళ్, వీహెచ్‌పీ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిమ్, నాయకులు పాల్గొన్నారు.

బీఎల్‌ఎఫ్ నాయకుల ప్రచారం

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఎల్‌ఎఫ్ అభ్యర్థి నూనె వెంకటస్వామిని గెలిపించాలని ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు ఈదురు వీరపాపయ్య కోరారు. అర్వపల్లిలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. వెంకటస్వామి మొదటి నుంచి పేదల పక్షాన నిలిచి పోరాడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తయ్య, ప్రజాపతి, సాలయ్య, నర్సింహారెడ్డి నాగరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం


తిరుమలగిరి : ప్రచారం చేస్తున్న నాయకులు


నాగారం : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్ కోరారు. శుక్రవారం మామిడాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జమ్మిలాల్, సైదులు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

నాగారం : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌ని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారం పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజు లు వీరయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, మంగదుడ్ల దశరథ, కొలిపాక సాయికుమార్, బైరబోయిన మహేష్, చిప్పలపల్లి విక్రం, సావిత్ర మల్సూర్, అంజయ్య, సైదులు, ఉమేష్, మహేష్, నాగరాజు, మధు, పరశురాములు, చంద్రశేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ

సూర్యాపేట : ఉపాధి కూలీలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారి సుష్మా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేసారంలో ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రదీప్, ఏఎన్‌ఎం ఉపేంద్ర, ఆశా వర్కర్లు మేరమ్మ, రాజేశ్వరి, సైదమ్మ పాల్గొన్నారు.

అర్వపల్లి : ఎండల దృష్ట్యా ఉపాధి కూలీలు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్ కోరారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో ఉపాధిహామీ పథకం కూలీలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీడ, నీటి వసతి కల్పించడంతోపాటు పల్లె దవాఖానా ఆధ్వర్యంలో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఓఆర్‌ఎస్ ద్రావణం తాగే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం సైదమ్మ, ఆశకార్యకర్తలు నాగమ్మ, వసంత, గ్రామపంచాయతీ సిబ్బంది సతీష్, జలేందర్, గ్రామస్తులు బింగి కృష్ణమూర్తియాదవ్, లింగమల్లు, శ్రీనివాస్, కిరణ్, నాగరాజు, రవి, హరిప్రసాద్, యాదయ్య, మంగమ్మ, లక్ష్మమ్మ, రజిత, రేణుక పాల్గొన్నారు.

కొలతల ప్రకారం కూలి చెల్లింపు

ఉపాధి కూలీలకు కొలతల ప్రకారం కూలి చెల్లింపు ఉంటుందని ఏపీఓ చిలుక ఉపేందర్ కోరారు. అర్వపల్లిలో శుక్రవారం ఉపాధి పథకం పనులను పరిశీలించారు. నీటి, నీడ వసతి కల్పించడంతోపాటు మెడికల్ కిట్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ నగేష్, టెక్నికల్ అసిస్టెంట్లు దీపిక, యాదమ్మ, నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఆశ కార్యకర్తలు మాగి స్వరూప, మామిడి అరుణ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓటమి తప్పదు

ఆత్మకూర్(ఎస్) : భారత రాజ్యాంగంపై విద్వేషాన్ని కక్కుతున్న బీజేపీ, అలాగే అవినీతి, అక్రమాలతో ప్రజా వ్యతిరేక పాలన చేసిన బీఆర్‌ఎస్‌లకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలంగాణ జన సమితి మండల కన్వీనర్ కొల్లు క్రిష్టారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కందగట్లలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తే బీఆర్‌ఎస్ పరోక్షంగా మద్దతు ఇచ్చిందని అన్నారు. రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను వంచించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, నరేష్, రాజు, కార్తీక్, నరసయ్య, వీరయ్య, సైదులు, రాములు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టీజేఎస్ నాయకులు

బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి


తిరుమలగిరి : ప్రచారంలో పాల్గొన్న నాయకులు


అర్వపల్లి : బొల్లంపల్లిలో..

తిరుమలగిరి : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎస్.రఘునందన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ఖోక్యానాయక్ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, యాకూబ్ నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు ఓట్లేసి గెలిపించాలని శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని బొల్లంపల్లిలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జిల్లా నాయకులు బొడ్డు రామలింగయ్య, పందిరి యుగేందర్, గోసుల విజయ్, కాటబత్తిని లక్ష్మీనర్సయ్య, బుచ్చయ్య, శేఖర్, సైదులు, బయ్యన్న, అవిలయ్య, నర్సయ్య, రవి, సైదులు, మల్లయ్య, ముత్తయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్, మోటార్ దగ్ధం

నాగారం : గుర్తు తెలియని వ్యక్తి నిప్పుపెట్టడంతో పైపులైన్, మోటారు దగ్ధమైన సంఘటన వర్ధమానుకోట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామంలోని ఆకుల నాగయ్యకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో గుర్తు తెలియని వ్యక్తి నిప్పుపెట్టడంతో పైపులైన్, మోటార్ దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు.